


# మనం

తూర్పు, పశ్చిమ, కృష్ణాజిల్లాలు

ఆదివారం 10-11-2024

4 పేజీలు




# చంద్రబాబు కీర్తి కిరీటంలో సీ ప్లేన్ ప్రారంభోత్సవం మరో కలికితురాయి

- సీ ప్లేన్ డెమో ప్రారంభోత్సవంలో వెల్లడించిన రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్
- జల మార్గం ద్వారా ఆకాశమార్గంలో పయనించే సీప్లేన్ కార్యక్రమాన్ని ప్రారంభించుకోవటం సంతోషంగా ఉందని తెలిపిన మంత్రి దుర్గేష్
- పర్యాటకులకు మధురానుభూతిని కలిగించే సీప్లేన్లు త్వరలోనే మరిన్ని ప్రాంతాల్లో ప్రవేశ పెట్టేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్న మంత్రి దుర్గేష్
- సీ ప్లేన్ పది కాలాలపాటు విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించిన మంత్రి దుర్గేష్
- టూరిజం సర్క్యూట్ల ద్వారా రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధి చేస్తున్నామన్న మంత్రి కందుల దుర్గేష్
- దేవాలయ దర్శనంతో పాటు ప్రకృతి సౌందర్యంలో ప్రయాణికుడు విహరించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని వెల్లడించిన మంత్రి దుర్గేష్




విజయవాడ నవంబర్ 9 మనం న్యూస్ ఏకకాలంలో అభివృద్ధిని, సంక్షేమాన్ని సమ్మిళితం చేసి ముందుకు నడిపిస్తున్నటువంటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీర్తి కిరీటంలో సి ప్లేన్ ప్రారంభోత్సవ కార్యక్రమం మరో కలికితురాయి అని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు.. శనివారం ఉదయం విజయవాడలోని పున్నమి ఘాట్లో ఏర్పాటు చేసిన "సి ప్లేన్" డెమో ప్రారంభోత్సవంలో మంత్రి కందుల దుర్గేష్ పాల్గొన్నారు..విజయవాడ నుండి శ్రీశైలం వరకు ప్రారంభించిన సీప్లేన్ సర్వీస్ ల కార్యక్రమం దిగ్విజయంగా సాగింది.. సీ ప్లేన్ కార్యక్రమంతో పర్యాటక రంగంలో మరింత ముందుకు వెళ్తామన్నారు.. సిప్లేన్ పర్యాటకులకు మధురానుభూతిని కలిగిస్తుందని మంత్రి వివరించారు.. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ సాంకేతిక విప్లవం తో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళుతున్న నిరంతర కృషివలుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని అభివర్ణించారు.. పరిపాలన సంస్కరణలకు ఆద్యుడు చంద్రబాబు నాయుడు అని మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు..సీ ప్లేన్ డెమో అద్భుతమైన ఆవిష్కరణ కార్యక్రమమని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు.. అధికారంలోకి వచ్చినటువంటి నాలుగు నెలల కాలంలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరంతరం అనేక సంస్కరణలు చేపడుతూ ఒక పక్కన పేద ప్రజలకు సంక్షేమాన్ని అందిస్తూ మరో పక్కన అభివృద్ధిలో రాష్ట్రాన్ని ముందుకు పరుగులు తీయిస్తున్నారన్నారు.. ఇప్పటివరకు జలయానం, ఆకాశయానం చేశాం.. ఇవాళ కొత్తగా ద్విగుణీకృతమైన ఉత్సాహంతో జలంతో పాటు ఆకాశంలో వెళ్లటం ప్రారంభిస్తున్నాం.. జల మార్గం ద్వారా ఆకాశమార్గంలో పయనించే సీప్లేన్ కార్యక్రమాన్ని ప్రారంభించుకోవటం సంతోషంగా ఉంది . ఒక పక్కన విమానయాన శాఖకి, మరోపక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక శాఖ కి కూడా చాలా గర్వకారణమైనటువంటి అంశంగా భావిస్తున్నాం..974 కిలోమీటర్ల పొడవునా సముద్ర తీరం ఉన్నటువంటి అద్భుతమైనటువంటి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం..అదేవిధంగా కృష్ణా, గోదావరి, పెన్నా లాంటి సజీవనదులున్న ప్రాంతం ఆంధ్ర ప్రదేశ్.. అంతేగాక అద్భుతమైన అటవీ సంపద, ప్రకృతి సోయగాలకు చిరునామాగా నిలిచే అరకు వ్యాలీ లాంటి ప్రాంతాలు.. ఇలా చూసుకుంటే పర్యాటక రంగానికి కావలసిన అన్ని రకాల హంగులున్నటువంటి ఏకైక ప్రాంతం మన ఆంధ్రప్రదేశ్ మాత్రమే.. గడిచిన ఐదేళ్లలో పర్యాటక రంగాన్ని సమూలంగా నాశనం చేసిన దుర్మార్గ ప్రభుత్వాన్ని చూసాం.. పర్యాటక రంగాన్ని పట్టాలెక్కించేందుకు, పర్యాటక రంగంలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు, అద్భుతమైన ప్రగతిని చూపించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారు. కేంద్రం తరఫున ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అందిస్తున్న సహకారం తో రాబోయే రోజుల్లో అన్ని రంగాల్లో ముందుకు వెళ్తాం.. సీ ప్లేన్ కార్యక్రమాన్ని సుస్థిరంగా కొనసాగించేందుకు , వయబుల్ చేసుకునేందుకు రాబోయే రోజుల్లో ప్రణాళిక సిద్ధం చేస్తాం . అరకు వ్యాలీ, శ్రీశైలం, తిరుపతి, నది తీర సమీపంలోని రాజమహేంద్రవరం, కోనసీమ లాంటి ప్రాంతాల్లో నీటి మీద ప్రయాణించే సౌకర్యాన్ని కల్పిస్తాం.ఆ చుట్టుపక్కల ఉండే పచ్చని పర్యాటకాన్ని పర్యాటకులు అనుభూతి చెందేలా ప్రణాళిక సిద్ధం చేస్తున్నాం.టూరిజం సర్క్యూట్ల ఏర్పాట్ల ద్వారా పర్యాటకుడు రెండు మూడు రోజులు పర్యాటక ప్రాంతాల్లో గడిపేలా ప్రణాళికలు తయారు చేశాం. దేవాలయ దర్శనం తో పాటు చుట్టుపక్కల ఉన్న ప్రకృతి సౌందర్యాన్ని కూడా పర్యాటకుడు విహరించేలా సమగ్ర ప్రణాళిక తయారు చేస్తున్నాం అని మంత్రి అన్నారు.. తక్కువ సమయంలోనే ఎక్కువ ప్రగతిని చూపిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్ఫూర్తితో అధికార యంత్రాంగం సమర్థవంతంగా పనిచేస్తుండటం సంతోషంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి చేపట్టిన ఈ కార్యక్రమం పదికాలాలపాటు నిలబడాలని కోరుకుంటున్నానని మంత్రి ఆకాంక్షించారు. నీవు నేను మనం..మనం మనం జనం ..జనం జనం ప్రభంజనం ఈ కూటమి ప్రభుత్వం వెనకాల నిలబడిందని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు...కార్యక్రమంలో కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, పార్లమెంట్ సభ్యులు కేశినేని చిన్ని , రోడ్లు మరియు భవనాల శాఖ మాత్యులు బీసీ జనార్దన్ రెడ్డి, ఐ అండ్ ఐ గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ సెక్రటరీ సురేష్ కుమార్ , టూరిజం శాఖ సెక్రెటరీ వినయ్ చంద్, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, విమానయాన శాఖకు సంబంధించిన అధికారులు, ఔత్సాహికులు, విద్యార్థులు తదితరులు

## గత వైసిపి ప్రభుత్వంలో అభివృద్ధి వెనక్కి వెళ్ళింది






– మంత్రి రామానాయుడు

పాలకొల్లు, నవంబర్ 9, మనం ప్రతినిధి: గత వైసిపి ప్రభుత్వ పాలనలో అమరావతి రాజధాని, పోలవరం వంటి ప్రాజెక్టులు విధ్వాంసానికి గురి కావడంతో పాటు 20 ఏళ్లు వెనక్కి వెళ్ళాయని అటువంటి విధ్వంసం పాలకొల్లులోనూ కనిపిస్తుందని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. ఆయన పాలకొల్లులో పార్టీ శ్రేణులు, అధికారులతో కలిసి మోటార్ సైకిల్ పై వెళ్లి గత టిడిపి ప్రభుత్వంలో చేపట్టి 70 శాతం పూర్తి చేసిన ఎన్టీఆర్ బొండాడ వెంకటరాజు గుప్త మున్సిపల్ కళాక్షేత్రం, నారా చంద్రబాబు నాయుడు ఉద్యానవనం, అబ్దుల్ కలాం హెల్త్ పార్క్, గౌడ శెట్టిబలిజ కళ్యాణ మండపం, షాదీ ఖానా, హిందూ స్మశాన వాటిక తదితర అభివృద్ధి పనులను పరిశీలించారు. ఆయా పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి పనులను గత వైసిపి ప్రభుత్వం పట్టించుకోకపోగా విధ్వంసానికి గురి చేసిందన్నారు. మరీ ముఖ్యంగా ఆహ్లాదకరంగా, సుందరవణంగా పూర్తి చేసిన హిందూ స్మశాన వాటికను సైతం పట్టించుకోకుండా విధ్వంసం చేశారన్నారు. ఆయా పనులను వంద శాతం పూర్తిచేసే ప్రజలకు అందించాలనే ఉద్దేశంతోనే వారానికి ఒకసారి పనుల పురోగతిని పరిశీలించి అధికారులు, ఆయా ఏజెన్సీ లతో సమీక్షలు చేస్తున్నానని చెప్పారు. గత వైసిపి ప్రభుత్వం చేసిన పాపం వలన ఆర్థిక పరిస్థితి సహకరించకపోయినా ఈ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసేలా ప్రత్యేక దృష్టి సారించినట్లు మంత్రి రామానాయుడు తెలిపారు.ఆప్యాయంగా పలకరిస్తూ.. సమస్యలు ఆలకించిన మంత్రి రామానాయుడుపాలకొల్లు కార్యాలయంలో మంత్రి రామానాయుడు ను పెద్ద సంఖ్యలో జనం వచ్చి కలిసారు. ప్రతి ఒక్కరు గ్రామ, వార్డు సమస్యలతో పాటు వ్యక్తిగత సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ప్రతి ఒక్కరినీ మంత్రి రామానాయుడు ఆప్యాయంగా పలకరిస్తూ సమస్యలను ఆలకించి పరిష్కార దిశగా చర్యలు తీసుకున్నారు. మరి కొన్నింటికి సంబంధిత శాఖ అధికారులు ఆదేశాలు ఇచ్చారు. ఆరోగ్య సమస్యలపై వచ్చిన వారికి నేనున్నానంటూ భరోసా ఇస్తూ అవసరమైన విధంగా ఆదేశాలు ఇచ్చారు..

## వర్గీకరణ తర్వాతే ఉద్యోగ భర్తీ చేపట్టాలి

–ఏపీ ఎంఆర్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు వెంకటేశ్వరరావు మాదిగ



గాంధీనగర్ నవంబర్ 9 మనం న్యూస్: రాష్ట్రం లో ఎస్సి వర్గీకరణ చేసిన తర్వాతనే ఉద్యోగాల భర్తీ చేపట్టాలని ఏపీ ఎంఆర్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు వెంకటేశ్వరరావు మాదిగ కోరారు. ఈ మేరకు శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబు ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు త్వరలో ప్రారంభం కాబోతున్న నేపథ్యంలో వర్గీకరణ పై సుప్రీం కోర్టు తీర్పు అనుసరించి ఎస్సి వర్గీకరణ అమలు కార్యాచరణ త్వరితగతిన పూర్తి చేయాలని తద్వారా రానున్న నోటిఫికేషన్ లలో మాదిగలు నష్టపోకుండా ఉండేలా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. గతంలో చంద్రబాబు ఎస్సీ వర్గీకరణ అమలు చేయబట్టే మాదిగ ఉప కులాలకు 25వేల ఉద్యోగాలు వచ్చాయని గుర్తు చేశారు. అదేవిధంగా ఇటీవల జరిగిన ఎన్నికల్లో 29 రిజర్వుడు స్థానాల్లో సగం మాదిగలకు కేటాయించడం హర్షణీయం అన్నారు. మాదిగలకు సముచిత ప్రాధాన్యం కల్పిస్తున్నందుకు గాను మాదిగల కృతజ్ఞత యాత్ర ఆగస్టు 16న హిందూపురం నుంచి ఇచ్ఛాపురం చేపట్టామని, ముగింపు సభ డిసెంబర్ 10న చలో విజయవాడ కు పిలుపు ఇస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో ఎపి ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి చెరుకూరి కిరణ్, రాష్ట్ర నాయకులు లక్కి పోగు కృష్ణ ఉన్నారు.

## బెల్టు షాపులు నిర్వహిస్తే చట్టపరంగా శిక్షిస్తాం

ఎక్సైజ్ సిఐ మద్దాల శ్రీనివాస్.



పోడూరు నవంబర్ 9 మనం న్యూస్ : ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా బెల్టు షాపులు నిర్వహిస్తే అటువంటి వారిని పట్టుకుని చట్టపరంగా శిక్షిస్తాం అని పాలకొల్లు ఎక్సైజ్ స్టేషన్ సీఐ మద్దాల శ్రీనివాస్ అన్నారు. కాగా శనివారం పోడూరు మండలంలోని పలు గ్రామాల్లో ఆయన ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు.తనిఖీలలో భాగంగా గుమ్ములూరు కు చెందిన డి చిన వెంకట సత్యనారాయణ, రావి గొప్పకు చెందిన ఏ వెంకట శెట్టి, అనే ఇద్దరు వ్యక్తులు అక్రమంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నట్లు గుర్తించి వారు నిర్వహిస్తున్న బెల్టు షాపులపై దాడులు చేసి వారు నడుపుతున్నటువంటి బెల్ట్ షాపుల నుండి 14 మద్యం సీసాలను స్వాధీన పరచుకుని వారు ఇరువురి పై కేసు నమోదు చేసి వారిని అరెస్టు చేసినట్లు సిఐ మద్దాల శ్రీనివాస్ తెలిపారు.ఈ ఆకస్మిక దాడుల్లో సీఐ మద్దాల శ్రీనివాస్ వెంట, ఎస్సైలు మహేష్, రఘు, ఎక్సేంజ్ శాఖ సిబ్బంది ఉన్నారు.

## ఏజెన్సీలో నాటుసారాయి తయారీపై ఉక్కుపాదం

రాష్ట్ర అబ్కారీ, మద్య నిషేద శాఖ సంచాలకులు నిషాంత్ కుమార్

చెక్ పోస్టులను పటిష్ట పరిఖి, సరిహద్దులలో విజిలెన్స్ నిఘా పెంపు

ఎంఆర్ పి ఉల్లంఘనకు పాల్పడితే షాపుల లైసెన్సు రద్దు







ఏలూరు/ జంగారెడ్డిగూడెం నవంబర్ 9 మనం ప్రతినిధి ఏజెన్సీ ప్రాంతంలో నిషేదిత నాటు సారాయి తయారీ పట్ల కఠిన నియంత్రణ పాటించాలని రాష్ట్ర అబ్కారీ, మద్య నిషేద శాఖ సంచాలకులు నిషాంత్ కుమార్ అదేశించారు. నూతన మద్యం విధానం మేరకు ఎట్టి పరిస్థితులలో నాటు సారా వినియోగాన్ని సహించే ప్రసక్తే లేదన్నారు. శనివారం రాష్ట్రంలోని ఏలూరు డిపో , జంగారెడ్డి గూడెం అబ్కరీ స్టేషన్లను నిషాంత్ కుమార్ అకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా అయా ప్రాంతాలలో మీడియాతో మాట్టాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా అన్ని రకాల బ్రాండ్లు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రభుత్వం ప్రకటించిన విధంగా రూ.99కి క్వార్టర్ బాటిల్ నాణ్యమైన మద్యం తగినంత సరఫరా చేస్తున్నామని నిషాంత్ కుమార్ వివరించారు. తెలంగాణ సరిహద్దులలోని చెక్ పోస్టులను మరింత పటిష్ట పరుస్తున్నాని, సరిహద్దులలో విజిలెన్స్ నిఘాను పెంచామని స్పష్టం చేసారు. సరి:హద్దులలో మరింత అప్రమత్తత ఉండాలని అబ్కారీ అధికారులను అదేశించారు. తన పరిశీలనలో ఎక్కడా గరిష్ట చిల్లర ధర ఉల్లంఘనలు ఎదురుకాలేదని , ఎవరైనా ఇందుకు భిన్నంగా అధిక ధరలకు మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మారిన నిబంధనల మేరకు ఎంఆర్పి పాటించకపోతే ఒక సారి మాత్రమే జరిమానాకు అవకాశం ఉందని, రెండో సారి షాపు లైసెన్సును రద్దు చేస్తామని పేర్కొన్నారు. బెల్టు ఫాపులను సైతం అంగీకరించబోమని నిబంధనలకు భిన్నంగా జరిగే ఏ వ్యవహారాన్ని ఉపక్షించ వద్దని ముఖ్యమంత్రి స్పష్టమైన అదేశాలు జారీ చేసారని నిషాంత్ కుమార్ తెలిపారు. వివిధ కేసులలో సీజ్ చేసిన వాహనాలతో స్టేషన్ ప్రాంగణం నిండిపోగా, వాటిని నిబంధనల ప్రకారం తరలించటానికి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకు అవసరమైన చర్యలను వేగవంతం చేసి అబ్కారీ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉండాలని అదేశించామన్నారు.

## ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని పరిశీలించిన తహసిల్దార్



కంచికచర్ల నవంబర్ 9 మనం న్యూస్ ఓటర్ల జాబితాలో కొత్త ఓటర్ల నమోదు , చేర్పులో మార్పులు 2025 కార్యక్రమం మండలంలో ఎలా అమలవుతున్నది స్వయంగా తాసిల్దార్ జాహ్నవి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా బూత్ లెవెల్ ఆఫీసర్లను ఓ టర్ దరఖాస్తుల స్వీకరణ చేర్పులు మార్పుల గురించి బి ఎల్ వో మొబైల్ యాప్ లో లాగిన్ అయ్యి అందులో నమోదు చేయాలని సూచించారు.

## జాతీయ కాపు సంఘం నూతన కార్యాలయం ప్రారంభం



విజయవాడ నవంబర్ 9 మనం న్యూస్ జాతీయ కాపు సంఘం వ్యవస్థాపకుడు కర్ణ మురళీకృష్ణ నాయుడు ఆధ్వర్యంలో మంగళగిరి కేంద్రంగా జనసేన పార్టీ ఆఫీస్ పక్కన ఒక ప్రైవేటు అపార్ట్మెంట్లో జాతీయ కాపు సంఘం కార్యాలయం శనివారం ఉదయం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ కాపు నాయకుడు ముద్రగడ పద్మనాభం కూతురు బర్లపూడి క్రాంతి హాజరవడం జరిగింది. ఈ సందర్భంగా కర్ణ మురళీకృష్ణ నాయుడు మాట్లాడుతూ ఏళ్లు గడిచినా కాపు జాతి అభివృద్ధి జరగలేదని. ప్రభుత్వాలు ఎన్ని మారిన కాపు జాతి ఆర్థికంగా మరియు సామాజిక అంశాలలో ఎదగలేదని ఎద్దేవా చేశారు. కాపు జాతికి రాజ్యాధికారం వచ్చేలా తన భవిష్యత్తు కార్యాచరణ ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల వాగ్దానంలో భాగంగా కాపు కార్పొరేషన్ కి రావాల్సిన నిధులు మంజూరు చేసి మరియు కాపు జాతి రిజర్వేషన్ దృష్టిలో కూటమి ప్రభుత్వం చొరవ చూపాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య జాతీయ కాపు నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారికి మరమ్మతులు చేపట్టండయ్యా!

**నెలల గడుస్తున్నా ఇంత నిర్లక్ష్యమా..?**

**కొండపల్లి మున్సిపాలిటీ వైసీపీ చైర్మన్ అభ్యర్థి గుంజ శ్రీనివాసు డిమాండ్**



ఇబ్రహీంపట్నం నవంబర్ 9 మనం ప్రతినిధి: కొండపల్లి పట్టణ పరిధిలోని శాంతి నగర్ వద్ద కోతకు గురైన ఛత్తీస్ గఢ్ - ఇబ్రహీంపట్నం జాతీయ రహదారి మరమ్మతులు చేయకుండా ఇంత నిర్లక్ష్యమా అంటూ కొండపల్లి మున్సిపాలిటీ వైఎస్ఆర్సిపి చైర్మన్ అభ్యర్థి గుంజ శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తక్షణమే మరమ్మత్తులు చేపట్టాలని డిమాండ్ చేశారు. కోతకు గురై ప్రమాద భరితంగా ఉన్న రహదారిని శనివారం పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ మొదటి వారంలో కురిసిన భారీ వర్షాలకు పక్కనే ఉన్న ఆకువాని చెరువు పొంగి జాతీయ రహదారిపై వరద నీరు ప్రవహించడంతో సుమారు 200 మీటర్ల మేర రహదారి అంచున మట్టి కొట్టుకుపోయి ప్రమాదం భరితంగా మారిందని చెప్పారు. రెండు నెలలు గడిచినా జాతీయ రహదారి అధికారులు ఈ రహదారికి మరమ్మతులు నిర్వహించకుండా, కొట్టుకుపోయిన మట్టిని పూడ్చకుండా నిర్లక్ష్యంగా వదిలేశారని విమర్శించారు. నిత్యం వేల సంఖ్యలో వాహనాలు ఈ రహదారిపై రాకపోకలు సాగిస్తుంటాయని, ఐడీఏలో కార్మికులు విధులకు వెళ్లి వస్తుంటారని, సమీపంలోని పెట్రోల్ బంకుకు చాలా మంది రాంగ్ రూట్ లో ప్రయాణిస్తుంటారని తెలిపారు. రాత్రి వేళల్లో ఈ రోడ్డుపై ప్రయాణించేటప్పుడు ఏదైనా ప్రమాదం జరిగితే ప్రాణాలు కోల్పోయే ప్రమాదం అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. నిత్యం ఈ రహదారిపై ప్రయాణించే ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ఇప్పటికైనా పరిశీలించాలని కోరారు. ప్రమాదాలు జరిగి విలువైన ప్రాణాలు కోల్పోకముందే ఎమ్మెల్యే వసంత, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు స్పందించి జాతీయ రహదారి అధికారులతో మాట్లాడి మరమ్మతులు చేయించేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.బి

## శ్రీ గోవిందమాల భక్తసమాజం ఆధ్వర్యంలో అన్న వితరణ



గాంధీనగర్, నవంబర్ 9, మనం న్యూస్:శ్రీ గోవిందమాల భక్తసమాజం గోవిందగురు స్వామి ఏనుగుల వెంకట గాంధీ బాబు ఆధ్వర్యంలో శనివారం కమిటీ సభ్యులు పుప్పాల అప్పారావు చేతుల మీదుగా పూజ కార్యక్రమం అనంతరం పాత గవర్నమెంట్ హాస్పటల్ దగ్గర అన్నవితరణ కార్యక్రమం నిర్వహించారు. గత మూడునర్ర సంవత్సరాలుగా అన్నవితరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. దాత పరిమికాయల నిర్వాన్ కృష్ణ సహకారంతోఅన్నవితరణ చేసినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఏనుగుల వెంకట శ్రీనివాస్, గోపి చందన సురేష్,గద్దల ధనలక్ష్మి, దత్తి జ్యోతి, పబత్తి కృష్ణ, యర్రంశెట్టి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## దేవినేని అవినాష్ కు సత్కారం



గాంధీనగర్ నవంబర్ 9 మనం న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు దేవినేని అవినాష్ ను ఉమ్మడి కృష్ణాజిల్లా జనరల్ సెక్రటరీ మట్టా శేషు నారాయణ రావు, విజయవాడ నగర అధికార ప్రతినిధి ప్రభల శ్రీనివాస్ లు గుణదల లోని పార్టీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. జిల్లాలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తమ సహకారాన్ని అందిస్తామని తెలిపారు.

## విద్యార్థుల ఇంటిటి సర్వే



మైలవరం నవంబర్ 09 మనం న్యూస్:స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ఉన్నత భారత్ అభయాన్(యూ.బి. ఏ) కి సంబంధించి 5 గ్రామాలను దత్తత తీసుకోవడం జరిగింది. అందులో భాగంగా ఈ రోజు ఇంటిటిసర్వే మరియు గ్రామ సర్వే ను చంద్రగూడెం, జంగాలపల్లి గ్రామములలో 150 మంది యల్.బి.ఆర్.సి.ఈ విద్యార్థిని విద్యార్థులు నిర్వహించారు. ఈ సర్వే నందు కుటుంబం యొక్క విద్య, వ్యాపార, వ్యవసాయ మరియు జీవనాధార సమాచారం సేకరించడం జరిగింది. ఈ వివరాలతో ఆ గ్రామం యొక్క సమస్యలు తెలుసుకొని సమాచారం ను ఉన్నత భారత్ అభయాన్(యూ.బి. ఏ) పోర్టల్ లో అప్లోడ్ చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమాన్ని వైస్ ప్రిన్సిపాల్ బి. రమేష్ రెడ్డి ప్రారంభించారు. ఇంకా ఈ కార్యక్రమంలో కళాశాల యన్.యస్.యస్.ప్రోగ్రాం ఆఫీసర్ మరియు ఉన్నత భారత్ అభయాన్(యూ.బి. ఏ) కోఆర్డినేటర్ .బి.శివ హరి ప్రసాద్, ప్రోగ్రాం ఇంచార్జి అధికారి ఎల్.నరేంద్ర, మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పశ్చిమ లో షరీఫ్ కు క్యాబినెట్ హొదా, కొత్తపల్లికి, సూరికి కార్పొరేషన్ పదవులు







భీమవరం, నవంబర్ 9, మనం బ్యూరో: పశ్చిమగోదావరి జిల్లాలో కూటమి ప్రభుత్వం ప్రకటించిన నామినేటెడ్ పదవుల్లో టిడిపికి చెందిన నర్సాపురం సీనియర్ టిడిపి నేత, మైనార్టీస్ వర్గానికి చెందిన మహమ్మద్ షరీఫ్ కు క్యాబినెట్ ర్యాంక్ అయిన మైనార్టీ అఫైర్స్ కు సంబంధించి ఏపీ ప్రభుత్వ సలహాదారుగా క్యాబినెట్ హొదా లభించింది. ఈయన ఎన్టీఆర్ హయాం నుంచి తెలుగుదేశంలో సీనియర్ నాయకుడుగా సేవలందిస్తున్నారు. చంద్రబాబు హయాంలో ఈయనకు ఎమ్మెల్సీ చేసి, శాసనమండలి చైర్మన్ గా హొదా కల్పించారు. ఇప్పుడు మళ్లీ క్యాబినెట్ హొదా లభించడం పట్ల మైనార్టీ వర్గాలు, టిడిపి, జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా నర్సాపురం కి చెందిన జనసేన నాయకుడు, మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడికి ఏపీ స్టేట్ కాపు వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా నామినేటెడ్ పదవి లభించింది. ఈయన కూడా టిడిపిలో ఎంపీగా, మంత్రిగా పదవులను నిర్వహించారు. కాంగ్రెస్ ,వైసీపీలో కూడా పదవులు నిర్వహించారు. భీమవరం కు చెందిన కనకరాజు సూర్యనారాయణ రాజు (సూరి) కి కూటమి ప్రభుత్వంలో ఏపీ క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా హొదా లభించింది. ఈయన చిరంజీవి పార్టీ ప్రజారాజ్యం నుంచి అనంతరం జనసేన పార్టీలో నూ సేవలందిస్తున్నారు. కొత్తపల్లికి, సూరికి చైర్మన్ పదవులు లభించడం పట్ల టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# కార్తీక వన సమారాధనలు పోయే





**కుల వన సమారాధనలు వచ్చే**

పాలకొల్లు, నవంబర్ 9, మనం ప్రతినిధి : ప్రస్తుత కాలంలో ఏపీ, తెలంగాణ రాష్ట్రాలు ముఖ్యంగా ఏపీలో కార్తీక వన సమారాధనలు వేడుకల రూపు రేఖలు మారిపోయినట్లు కనిపిస్తున్నాయి అని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కార్తీక వన సమారాధన పుట్టుపూర్వోత్తరాలు ఇలాబీబీకార్తీక్ మన సమారాధన పుట్టుపూర్వోత్తరాలు ఇలా ఉన్నాయి. కార్తీక మాసంలో ఉసిరి చెట్టు కింద నైమిశారణ్యం లో మునులందరూ సూత మహర్షి ఆధ్వర్యంలో పచ్చటి చెట్లు,జమ్మి, ఉసిరి చెట్లు మధ్య శివ కేశవ లను ఆహ్వానించి బంధువులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు పరివార సభ్యులతో కలిసి ఆరాధించి ప్రకృతి తో మమికమై కులమత బేధాలు లేకుండా భోజనాలు చేసే వారని పురాణాలు చెబుతున్నాయి. దీనివల్ల చక్కటి ఆరోగ్యం, కులాల మధ్య ఐకమత్యం ఉండేదని పూర్వీకులు చెబుతున్నారు.

**కుల వన సమారాధనలు ఇలా:**

కార్తీక వన సమారాధనలు రాను రాను కొందరి స్వార్థ బుద్ధితో కుల వన సమాధారాధన గా మారిపోయిందని పలువురు అంటున్నారు. ఈ విధంగా కార్తీక వన సమారాధన కాస్త కుల వన సమారాధనగా మారిపోవడంతో కులాల మధ్య ఐకమత్యం లోపించి కులాలు, వర్గాలుగా విడిపోయాయని అంటున్నారు. దీనివల్ల దైనందిత జీవితంలో వ్యాపారాల్లో ఎవరి కులం వారిని వారి మద్దతు పలికే దుస్తితి ఏర్పడిందని, దీనివల్ల ఇతర కులాలకు కొన్ని కులాలు దూరమయ్యే పరిస్థితి ఉందని అంటున్నారు. అదే కనుక పూర్వ పద్ధతిలో వన సమారాధన జరుపుకుంటే అన్ని కులాలు ఐకమత్యంగా ఉండేవని, అన్ని కులాలు అభివృద్ధి సాధించేవని పలువురు అంటున్నారు.

**రాజకీయ వేదికలుగా మారిన వైనం:**

కార్తీక మాసం వన సమారాధనలు రాను రాను కులవన సమారాధనగా విడిపోయాయి. ఏ కులం వారు ఆ కులం కలిసి మాత్రమే కార్తీక వన సమారాధన కార్య క్రమాలు నిర్వహించుకుంటున్నారు. అంతటితో ఆగకుండా ఈ కులాల వన సమారాధన కార్యక్రమాలను రాజకీయ నాయకులు రాజకీయ లబ్ధికోసం వేదికలుగా మార్చుకుంటున్నారు. దీంతో రాజకీయ నాయకులు అన్ని కులాల వన సమారాధన కార్యక్రమాలకు హాజరై ఆ కులాలకు అది చేస్తాం, ఇది చేస్తామంటూ హామీలు ఇచ్చేస్తున్నారు. రాజకీయంగా, ఆర్థికంగా, ఎదగాలని పిలుపునిస్తున్నారు దీంతో కార్తీక వనమారాధన కాస్త కులవన సమారాధన గా మారి మరింత పటిష్టంగా మారుతున్నాయి. ఇదే పరిస్థితి కొనసాగితే సామాజిక ఐకమత్యం విచ్ఛిన్నమై ప్రమాదక పరిస్థితులు వస్తున్నాయని పలువురు అంటున్నారు. కావున ఇకనైనా తెలుసుకుని ఈ కులాల వన సమారాధన నుంచి బయటపడి పూర్వకాలంలో ఉండే కార్తీక వన సమారాధన పరిస్థితి రావాలని అప్పుడే సామాజిక ఐకమత్యం చేకూరుతుందని, సమజాభి వృద్ధి బాగా జరుగు పలువురు అంటున్నారు.



- నకిలీ వైద్యుని చేతిలో యువతి బలి....!!!!
- ఆ వైద్యునికి ఆపరేషన్ చేసేందుకు అనుమతులున్నాయా....???
- డబ్బులతో ఏమైనా చేయగలిగే సమాజంలో

# నిండుప్రాణం ఖరీదు లక్షలేనా....?

నిస్సహాయ స్థితిలో ఉన్నామా....???

- ప్రాణం కాపాడుకోవడానికి వస్తే ప్రాణాలు తీసి ఎరగా డబ్బులు వేస్తారా....????
- మధ్యతరగతి నిరుపేదల పాలిట శాపాలుగా మారుతున్న నకిలీ వైద్యుల అత్యాశ....!!!

ఇబ్రహీంపట్నం నవంబర్9 మనంప్రతినిధి:ప్రాణాలు కాపాడాల్సిన డాక్టర్లు అత్యాశతో నిండు ప్రాణాన్ని బలిగొన్న సంఘటన కొండపల్లి మున్సిపాలిటీ లోని మాతా నర్సింగ్ హోమ్ లో జరిగింది. ప్రేమ చిగురించి వివాహ బంధంతో ఒక్కటై నూరేళ్లు కలసి కాపురం చేయాల్సిన రెండు ప్రాణాలలో ఒక ప్రాణాన్ని ఆదిలోనే హంసపాదు అన్నట్లుగా చిధిమేసింది కొండపల్లిలోని మాత నర్సింగ్ హోమ్. చందర్లపాడు మండలం కాంద్రపాడు గ్రామానికి చెందిన దూలం మాధవి వయస్సు 25 సంవత్సరాలు గత కొంతకాలంగా కడుపులో నొప్పిగా ఉంటుందని మాతా నర్సింగ్ హోమ్ లో వైద్యం చేయించుకోవడానికి వచ్చిన మహిళకు స్కానింగ్ పరీక్షలు జరిపిన మీదట కణితి ఉంది తీసివేయాలని చెప్పి అరకొర జ్ఞానంతో నిండు ప్రాణాన్ని బలి కొనడమే కాక తప్పించుకోవాలని దురుద్దేశంతో ఎమర్జెన్సీ పరిస్థితుల్లోనికి వెళ్లిపోయిందంటూ హాస్పటల్లో దాటించేశారు యజమాని డాక్టర్ దేవదాస్ రెడ్డి. ఇతని అర్హత మాత్రం డి హెచ్ ఎం ఎస్ చేసేది మాత్రం కార్పోరేట్ తరహా వైద్యం. కార్పొరేట్ హాస్పిటల్లో దోపిడీకి తట్టుకోలేని నిస్సహాయ స్థితిలో ఉన్న పేదవారే వీరి టార్గెట్. తాను దూర సందు లేదు మెడకేమో డోలా అన్నచందంగా కొండపల్లి మున్సిపాలిటీలోని ఖిల్లా రోడ్డు లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రిలో జరిగే కంటి శస్త్ర చికిత్సకు కూడా ఈయన అనుమతి తప్పనిసరి అట. ఈయన అనుమతి లేనిదే అక్కడ చీమైనా కదలదట. శుక్రవారం ఉదయం ఆపరేషన్ చేసే సమయంలో వివాహిత ఆపరేషన్ వికటించి అపస్మారక స్థితిలోకి వెళ్లడంతో తప్పించుకోవాలనే దురుద్దేశంతోనే ఎమర్జెన్సీ కేసుగా బంధువులను నమ్మించి ఆమెను విజయవాడలోని ఆంధ్ర హాస్పిటల్ కు తీసుకువెళ్లాలని సూచించడంతో అయోమయంలో ఉన్న కుటుంబ సభ్యులు వెంటనే ఆంధ్ర హాస్పిటల్ కు తీసుకువెళ్లారు. అక్కడికి చేరుకోగానే వైద్యులు మరణించినట్లుగా ధ్రువీకరించారు. సీన్ కట్ చేస్తే విషయం ఇంతటితో ముగిసిపోవాలని లక్షల్లో బేరానికి దిగారు మాతా నర్సింగ్ హోమ్ యజమానులు. లక్షలు చెల్లిస్తే ప్రాణాలు తిరిగి వస్తాయా అంటూ కుటుంబ సభ్యులు ఎదురు తిరిగిన చివరకు చేసేదేమీ లేక వ్యవస్థలు ఎంత దుర్మార్గంగా ఉన్నాయా అనుకుంటూ రాజి కుదుర్చుకోక తప్పలేదు. లక్షలు చెల్లిస్తే బాధిత కుటుంబానికి న్యాయం జరుగుతుందో లేదో తెలియదు కానీ ఇలాంటి సంఘటనలు మరిన్ని జరిగితే ఎందరో బిడ్డలు అనాధలు అయ్యే పరిస్థితులు రాకముందే కేసు నమోదు చేసి ఇండియన్ మెడికల్ కౌన్సిల్ సిఫారసు చేసి నకిలీ వైద్యుని వృత్తి లైసెన్స్ రద్దు చేయాలని ప్రజలు కోరుతున్నారు

# జోగి మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉన్నాయి.



**తాన స్థాయి మరిచి మాట్లాడుతున్న జోగి**

**మైలవరం అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్**

మైలవరం నవంబర్ 09 మనం న్యూస్:ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ను విమర్శించే స్థాయి మాజీ మంత్రి జోగి రమేష్ కు లేదని నియోజకవర్గ తెదేపా సీనియర్ నాయకులు మరియు రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య మండిపడ్డారు.స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారంలో ఉన్నప్పుడు సంస్కారం లేకుండా మాట్లాడిన జోగి అధికారం కోల్పోయిన తర్వాత నీతి వాక్యాలు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. ఉద్యోగాలు ఇప్పిస్తానని సొంత సామాజిక వర్గానికి చెందిన వారి వద్ద డబ్బులు తీసుకున్న మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. రాజకీయాలు, వ్యక్తిత్వాలు, సంస్కారం గురించి జోగి మాట్లాడుతుంటే, దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని విమర్శించారు. డబ్బు కోసం ఆశపడి నియోజకవర్గ టికెట్ ను అమ్ముకొని పెడన వెళ్లిన వ్యక్తిత్వం జోగి రమేష్ దని ఆరోపించారు. జోగి మంత్రిగా ఉన్నప్పుడు ఎవరు లబ్ధి పొందారో బహిరంగంగా చెప్పాలని సవాల్ చేశారు. తన సొంత నియోజకవర్గం మైలవరం అని చెప్పుకునే వ్యక్తి మంత్రిగా నియోజకవర్గ అభివృద్ధికి ఏ విధమైన కృషి చేశారో చెప్పాలని ఈ సందర్భంగా ప్రశ్నించారు. కృష్ణా నదికి వరదలు వస్తే జోగి కనిపించకుండా పారిపోయాడని విమర్శించారు. అధికారంలో ఉన్నప్పుడు బూడిదను అక్రమంగా తోలుకున్న జోగి ఎమ్మెల్యేపై అభాండాలు వేశాడని దుయ్యబట్టారు. ఎమ్మెల్యే వసంత పై అవాకులు, చవాకులు పేలితే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. సమావేశంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆదివాసి ఉపాధ్యాయదినోత్సవం.



వేలేరుపాడు. నవంబర్9 (మనం న్యూస్)ఆదివాసి ఉపాధ్యాయ సంగం13వ ఆవిర్భావ దినోత్సవాన్ని జిన్నేలగూడెం గ్రామం లో శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఏటిఏ రాష్ట్ర కోశాధికారి వంజం ధర్మరాజు మాట్లాడుతూ ఏజెన్సీ లో ప్రత్యేక ఉద్యోగ నియామకం తెచ్చేవరకు ఆదివాసులు ఒక మాటమీదకు వచ్చి జీవో 3 ని సాధించాలని అన్నారు. సమావేశం అనంతరం ఆదివాసీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏటిఏ నాయకులు పూరేం సీతారామయ్య, వీరబాబు, ప్రమీల, కూరం రమేష్ తదితరులు పాల్గొన్నారు

## జంట కవులకు సత్కారం కాట్రేనికోన



నవంబర్ 9 మనం న్యూస్ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం మరియు శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం ఆదికవి నన్నయ యూనివర్సిటీ సెమినార్ హాల్లో గోదావరి కవనోత్సవం లో భాగంగా జాతీయ కవి సమ్మేళనం ఘనంగా జరిగింది. కాట్రేనికోన కు చెందిన చింతా రాంబాబు, ముమ్మిడివరానికి చెందిన మట్టపర్తి నాగరమేష్ లు ఈ కార్యక్రమం లో పాల్గొని కవితాగానం చేసినందుకు గాను వీరిని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య వై.శ్రీనివాసరావు , శ్రీశ్రీ కళావేదిక చైర్మన్ డా.కత్తిమండ ప్రతాప్ జ్ఞాపిక, శాలువాతో సన్మానించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆచార్య తటపర్తి సత్యనారాయణ, కొల్లు రమావతి, బాలార్జున సత్యనారాయణ మరియు ఇరురాష్ట్రాల నుండి కవులు పాల్గొనటం జరిగింది.

## పీఠాధిపతుల ఆశీస్సులు తీసుకున్న టిటిడి పాలక్ మండల సభ్యులు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ.





జగ్గంపేట నవంబర్ 9: మనంన్యూస్. తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండల సభ్యులుగా ప్రమాణస్వీకారం చేసి తిరుపతి నుండి బయలుదేరిన జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు పలువురు పీఠాధిపతులు ఆశీస్సులు అందించారు. రేణిగుంట విమానాశ్రయంలో కుర్తాల ంపీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ సిద్దేశ్వర నంద భారతి స్వామి వారు జ్యోతుల నెహ్రూ కుటుంబ సభ్యులను దీవించి ఆశీస్సులు అందించారు. అనంతరం కనెక్టివిటీ విమానంలో శంషాబాద్ విమానాశ్రయం చేరుకున్న ఆయనను శృంగేరి పీఠం తెలుగు రాష్ట్రాల ప్రతినిధి బంగారయ్య శర్మ జ్యోతుల నెహ్రూను కలిసి ఈనెల 26వ తేదీ గండేపల్లి మండలం నాయకంపల్లి గ్రామంలో భారతదేశంలోని అతిపెద్ద అగ్నిహోత్రుని ఆలయం శంకుస్థాపన పనులపై చర్చించారు. అనంతరం నెహ్రూకు శుభాకాంక్షలు తెలియజేసి ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో జ్యోతుల నెహ్రూ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## శెట్టిబలిజ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా కుడుపూడి సత్తిబాబు.



పోడూరు నవంబర్ 9 మనం న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు, రాష్ట్ర శెట్టిబలిజ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా కుడుపూడి సత్తిబాబు నియమితులయ్యారు. ఈ సందర్భంగా కుడుపూడి సత్తిబాబుకు ఆచంట నియోజకవర్గం లోని పలువురు కూటమి నాయకులు, పెనుగొండ పట్టణం తెలుగుదేశం పార్టీ నాయకులు వేంద్ర రాము, పెనుగొండ పట్టణం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి, శెట్టిబలిజ సంఘాలకు చెందిన పలువురు నాయకులు తమ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

# “బాలార్జున”ను సత్కరించిన ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్






అమలాపురం నవంబర్ 9 మనం ప్రతినిధి ఆది కవి నన్నయ విశ్వవిద్యాలయం మరియు శ్రీశ్రీ కళావేదిక సంయుక్తంగా నిర్వహించిన తెలుగు జాతీయ శతాధిక కవి సమ్మేళనంలో కవి వ్యాసకర్త వ్యాఖ్యత ప్రశంసా పత్రాల రచయిత తెలుగు భాష ఉపాధ్యాయులు శ్రీ శ్రీ కళావేదిక జాతీయ ఆర్గనైజింగ్ సెక్రటరీ బాలార్జున సత్యనారాయణ మాకే ను ఆది కవి నన్నయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య వై.శ్రీనివాసరావు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ జి.సుధాకర్ డీన్ ఆచార్య కె.యస్.రమేష్ ఆర్ట్ అండ్ కామర్స్ ప్రిన్సిపల్ జ్యోతిర్మయి మరియు శ్రీశ్రీ కళావేదిక చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ తెలుగు శాఖ సహాయ ఆచార్యులు డాక్టర్ తరపట్ల సత్యనారాయణ తదితరులు బాలార్జునకు అభినందన జ్ఞాపిక ప్రశంసా పత్రం శాలువాతో ఘనంగా సత్కరించారు.రాజమహేంద్రవరంలో నన్నయ్య విశ్వవిద్యాలయం సెమినార్ హాలు నందు జరిగిన గోదావరి కవనోత్సవం కార్యక్రమంలో ఈ సత్కారం స్వీకరించారు. ఈ కార్యక్రమం శ్రీశ్రీ కళావేదిక చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ గారి సారధ్యంలో కన్వీనర్ కొల్లి రమావతి ఆధ్వర్యంలో జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ టి పార్ధసారధి పర్యవేక్షణలో ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.విద్యార్థులలో సాహిత్య సాంస్కృతిక సౌరభాలతో కార్యక్రమాలను నిర్వహిస్తూ భాషా అభ్యున్నతికి భాషా వికాసానికి తెలుగు భాషోపాధ్యాయుడుగానే కాకుండా కవిత్వం ద్వారా సామాజిక రుగ్మతలపై కలంతో తన గళంతో సమాజాన్ని చైతన్య పరుస్తూ, సామాజిక అంశాలపై తనదైన శైలిలో నూతన దృక్కోణంలో విశ్లేషణాత్మక వ్యాసాల రచయితగా,స్ఫూర్తిని రగిలించే వక్తగా, సభా కార్యక్రమాలను సమర్ధవంతంగా నడిపించే వ్యాఖ్యాతగా, విద్యార్థులకు నృత్యాలు, అభినయాలు,నాటికలు, మహనీయుల పాత్రధారణలు, కళలు, సాంస్కృతిక కార్యక్రమాల దర్శకుడిగా తెలుగు భాషావికాసానికి కృషి చేస్తూ జాతీయ సాహితీ, కవి సమ్మేళనాలలో తన ప్రతిభను చాటుతూ అనేక కవితా సత్కారాలను స్వీకరించి , నూట నలభై ఆరుకి పైగా ప్రశంసా పత్రాలను రచించిన రచయితగా,పలు కవితా పోటీలలో ఉత్తమ విజేతగా తన ప్రతిభతో రాణిస్తున్నారు.తాడేపల్లి గూడెంలో ఇటీవల జరిగిన ప్రపంచ తెలుగు సాహితీ నాన్ స్టాప్ వరల్డ్ రికార్డ్ కార్యక్రమంలో 'తెలుగోడు'ఏకపాత్రాభినయంతో అలరించి ప్రముఖులచే ఘన సన్మానం పొందారు.ప్రపంచంలోనే అతిపెద్ద అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ వారి నేతృత్వంలో జాతీయ ఆర్గనైజింగ్ సెక్రటరీగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తున్న కత్తిమండ ప్రతాప్ గారికి బాలార్జున కృతజ్ఞతలు తెలియజేశారు.

**ఇప్పటి వరకు వరించిన పురస్కారాలు:**

**తెలంగాణ సాహితీ సంస్థ నుండి “భాషా శ్రీ పురస్కారం”**

**వేదిక సీసీటీవీ వారి “వేదిక తెలుగు నంది” పురస్కారం**

**త్రిరత్న బుద్ధ విహార్ నుండి “డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ నేషనల్ ఫెలోషిప్” పురస్కారం**

**రాజరాజ నరేంద్రుడి “తెలుగు తేజం” జాతీయ పురస్కారం**

**ఫిలాంత్రోఫిక్ సొసైటీ వారి”మహాత్మా జ్యోతిరావు పూలే నేషనల్ ఫెలోషిప్ అవార్డు”**

**సర్వేపల్లి రాధాకృష్ణన్ “మెరిటోరియస్ టీచర్” అవార్డ్**

**సాహిత్య అకాడమీ సౌజన్యంతో ”ఉగాది కవితా పురస్కారం”**

**ఢిల్లీలో జాతీయ “సాహితీ సమ్మాన్” జాతీయ ప్రతిభా పురస్కారం**

**హైదరాబాద్ లో ‘కాకతీయ మహానంది’ పురస్కారం**

**‘డొక్కా సీతమ్మ’ ఇన్స్పిరేషనల్ అవార్డు**

**పి టి యం “శ్రీశ్రీ మణిహార్” పురస్కారం**

తెలుగు నేషనల్ అకాడమీ మరియు గోదావరి కల్చరల్ అసోసియేషన్ వారి “తెలుగు తేజం”పురస్కారం ఇప్పటి వరకు బాలార్జున అందుకున్నారు.ఈ సందర్భంగా పలువురు కవులు సాహితీవేత్తలు ఉపాధ్యాయులు బాలార్జునకు అభినందనలు తెలియజేశారు.

# దొంగే దొంగ అన్నట్లుంది

# చంద్రబాబుకు ఐదు ప్రశ్నలతో జగన్ ట్వీట్..!




ఏపీలో వరుసగా చోటు చేసుకుంటున్న సోషల్ మీడియా అరెస్టులపై వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఇవాళ మరోసారి ఘాటుగా స్పందించారు. సీఎం చంద్రబాబుకు ఐదు ప్రశ్నలు సంధిస్తూ జగన్ ఎక్స్ లో ఓ పోస్టు పెట్టారు. ఇందులో చంద్రబాబు తీరు దొంగే దొంగ అన్నట్లుందని జగన్ ఆరోపించారు. చంద్రబాబు చర్యలు ఆర్గనైజ్డ్ క్రైమ్ కాదా అని జగన్ ప్రశ్నించారు. అసలు ఇలాంటి నేరాలకు పాల్పడుతున్నది ఎవరని నిలదీశారు. నలభై ఏళ్లుగా వ్యవస్థీకృత నేరాలకు పాల్పడుతున్న చంద్రబాబు రు ఇప్పుడు కూడా అదే చేస్తూ ఎదుటివారి మీద తప్పుడు ప్రచారం చేస్తున్నారని జగన్ ఆరోపించారు. తన స్కాంలు బయటపడుతున్నాయని, తాను చేసిన అవినీతి బయటకు వస్తోందని, తన పాలనా వైఫల్యాలను ప్రజల ముందు ఉంచుతున్నారనే దురహంకారంతో ఒక నియంతలా వ్యవహరిస్తున్నారన్నారు. సామాజిక మాధ్యమాల వేదికగా గొంతు విప్పుతున్నవారిని, ముఖ్యంగా చంద్రబాబు తప్పులను నిలదీస్తున్న యువతను లక్ష్యంగా చేసుకుని చట్టవిరుద్ధంగా, అన్యాయంగా, అక్రమంగా అరెస్టులు చేస్తున్నారని ఇది ఆర్గనైజ్డ్ క్రైం కాదా? అని జగన్ ప్రశ్నించారు. “జగన్ కేసులో షర్మిలకు ట్రిబ్యునల్ కీలక ఆదేశాలు..!!” కేబుల్ ఆపరేటర్లపై ఒత్తిడి తెచ్చి వాటి ప్రసారాలను ప్రజలకు చేరనీయకుండా పలుమార్లు కట్ చేశారని, చంద్రబాబుకు కొరుకుడుపడనిది సోషల్ మీడియా అన్నారు. అందుకే చంద్రబాబు ఇలా బరితెగిస్తున్నారన్నారు. ఇలా ఒక చేత్తో తన మీడియాను, మరో చేత్తో వ్యవస్థలను, ఆ వ్యవస్థల్లోని తన మనుషులను వాడుకుని నాలుగు దశాబ్దాలుగా చంద్రబాబు చేస్తున్న ఆర్గనైజ్డ్ క్రైమ్స్ చూస్తూనే ఉన్నామన్నారు. ప్రజలకు మంచిచేసి కాకుండా, మభ్యపెట్టి, మోసం చేసి, అబద్ధాలు ఆడి అధికారంలోకి రావాలని, అధికారంలో ఉంటే దాన్ని ఇలాగే నిలబెట్టుకోవాలన్నది చంద్రబాబు సిద్ధాంతం అన్నారు. దీనికోసం చంద్రబాబు ఒక అబద్ధాన్ని సృష్టిస్తారని, దానికి రెక్కలు తొడిగి తన ఎల్లోమీడియా ద్వారా శరవేగంగా వ్యాపింపచేస్తారని, దానిపైనే వారి పార్టీనాయకులచేత మాట్లాడిస్తారని తెలిపారు. “జగన్ తో భేటీ - సుచరిత గుడ్ బై..!!” అయ్యా చంద్రబాబూ, మీ పార్టీ టీడీపీ అధికారిక సోషల్‌మీడియా అకౌంట్లో మీరే ఫేక్ న్యూస్‌పెట్టి, దాన్ని మీరే ప్రొపగండా చేసిన లేటెస్ట్ ట్వీట్‌ను రాష్ట్ర ప్రజలంతా గమనించారన్నారు. ఎప్పుడో రెండేళ్ల కిందట మా అమ్మ కారు టైర్ బరస్ట్ అయితే, అప్పటి వీడియోను ఇప్పుడు బయటకు తీసి, లేటెస్ట్‌గా ఇప్పుడే జరిగినట్టుగా, మీరు ట్వీట్‌లో పెడుతూ, నా తల్లిని నేను చంపాలని అనుకున్నానని సిగ్గుమాలిన వ్యక్తిత్వ హననానికి నువ్వు దిగావన్నారు.

# అల్లు అర్జున్, ప్రభాస్ ఫ్యామిలీపై పవన్ ఫ్యాన్స్ ట్రోల్స్ నేను స్వయంగా చంద్రబాబు బాధితురాలిని



రాష్ట్రంలో నెలకొన్న పరిణామాలపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు, మాజీ మంత్ర ఆర్ కే రోజా మాట్లాడారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్‌పై ఎదురుదాడికి దిగారు. వ్యక్తిత్వ హననం చేయడంలో చంద్రబాబు సిద్ధహస్తుడని ధ్వజమెత్తారు.పిల్లనిచ్చిన మామ ఎన్టీ రామారావుపై అసభ్యకరంగా, బట్టలు విప్పించినట్లు కార్టూన్లను వేయించిన ఘనుడు చంద్రబాబేనని గుర్తు చేశారు. ఇది వ్యక్తిత్వ హననం కాదా? అని నిలదీశారు. ప్రభుత్వం లోటుపాట్లను సోషల్ మీడియా ద్వారా ఎత్తి చూపిన వారిని, ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు గురించి ప్రశ్నించిన వారిని అరెస్ట్ చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తోన్నారని చంద్రబాబుపై రోజా విమర్శలు గుప్పించారు.ఈ రాష్ట్రానికి ఓ మహిళ హోమ్ శాఖ మంత్రి ఉన్నప్పటికీ మహిళలు, ఆడబిడ్డలకు ఎలాంటి రక్షణ లేకుండా పోయిందని రోజా ధ్వజమెత్తారు. మహిళలపై అత్యాచారాలు, దాడులు జరుగుతుంటే మహిళా హోమ్ మంత్రి వంగలపూడి అనిత ఏం చేస్తోన్నారని ప్రశ్నించారు. సాక్షాత్తు వంగలపూడి అనిత ఇంటి దగ్గరే గంజాయి సాగు జరుగుతున్నా పట్టించుకోవట్లేదని ఆరోపించారు.రాష్ట్రంలో హిట్లర్, గడాఫీ పాలన నడుస్తోందని, ఆడపిల్లలకు రక్షణ లేకుండా పోయిందని మండిపడ్డారు. వైఎస్ఆర్సీపీ సోషల్ మీడియా కార్యకర్త పెద్దిరెడ్డి సుధారాణి, ఆమె భర్త వెంకట్ రెడ్డి దంపతులను పోలీసులు అతి దారుణంగా కొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో వైఎస్ జగన్, వైసీపీ నేతలపై టీడీపీ కార్యకర్తలు దారుణమైన పోస్టులు పెట్టారని, టీడీపీ సోషల్ మీడియా కార్యకర్తలపై ఎందుకు చర్యలు తీసుకోలేదని రోజా ప్రశ్నించారు. ఒక ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న జగన్‌పై, ఆయన కుటుంబ సభ్యులపై దిగజారిపోయి, నీచాతినీచంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన విషయాన్ని చంద్రబాబు గానీ, పవన్ కల్యాణ్ గానీ మరిచిపోయినట్టున్నారని రోజా ఎద్దేవా చేశారు.అలాంటి వాళ్ల మీద కేసులు పెట్టమని ఎందుకు అడగట్లేదు?, ఎందుకు అరెస్ట్ చేయట్లేదని అన్నారు. చంద్రబాబు ఎప్పుడు అధికారంలోకి వచ్చినా మహిళలను వేధించడం, వాళ్ల వ్యక్తిత్వ హననం చేయడం సర్వ సాధారణమని, ఆడవాళ్లను హింసించడానికే పుట్టాడా అనిపించేలా ఉంటుందని చెప్పారు.తాను స్వయంగా చంద్రబాబు బాధితురాలినని రోజా అన్నారు. ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు తనను పోలీసులతో కిడ్నాప్ చేయించాడని, మాయం చేసే ప్రయత్నం చేశారని, నేడు సుధారాణి, ఆమె భర్త వెంకట్ రెడ్డి విషయంలో అదే జరిగిందని చెప్పారు.

## మరోసారి రెండు రాష్ట్రాల మధ్య వివాదం రచ్చకు అజ్యం పోసిన ఆ ఒక్క మాట



తెలుగు రాష్ట్రాల మధ్య మరోసారి జలవివాదం రేగింది. నాగార్జున సాగర్ రైట్ కెనాల్ వాటర్ రీడింగ్ కోసం తెలంగాణ సిబ్బంది డ్యాం వద్దకు వెళ్లగా.. అక్కడి ఆంధ్రప్రదేశ్ సిబ్బంది వారిని అడ్డుకున్నారు. 'తెలంగాణ వారికి మీకు ఇక్కడేం పని?' అంటూ వారిని అక్కడి నుంచి పంపించేందుకు ప్రయత్నించారు. దీంతో మరోసారి రెండు రాష్ట్రాల మధ్య రచ్చకు అజ్యం పోసింది..మరోసారి ఇరు రాష్ట్రాల మధ్య జల వివాదం మొదలైంది. ప్రతిరోజు తెలంగాణ డ్యాం సిబ్బంది రైట్ కెనాల్ వాటర్ రీడింగ్ ను నోట్ చేసుకుంటారు. యధావిధిగా శనివారం(నవంబర్ 9) రైట్ కెనాల్ వాటర్ రీడింగ్ కోసం వెళ్లిన తెలంగాణ సిబ్బందిని ఆంధ్ర సిబ్బంది ఆదుకోవడంతో మరోసారి ఈ వివాదం కలకలం రేపింది.దీంతో నాగార్జునసాగర్ డ్యాంపై నీటి మంటలు ఇంకా చల్లారడం లేదు. కొంత కాలంగా తరచు వివాదాలకు కేరాఫ్ గా నాగార్జునసాగర్ డ్యాం మారుతోంది. గత ఏడాది నవంబర్ 28న సాగర్ డ్యాం పై ఎరువు రాష్ట్రాలకు చెందిన పోలీస్ బలగాలు మోహరించడంతో ఉద్రిక్తత నెలకొంది. ఈ నేపథ్యంలో కేంద్ర జల సంఘం శ్రీశైలం, నాగార్జున సాగర్ జలాశయాల వద్ద భారీగా బలగాలను మోహరించింది. నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిర్వహణ బాధ్యతను తెలంగాణ ప్రభుత్వానికి, శ్రీశైలం ప్రాజెక్టు నిర్వహణ ఏపీ ప్రభుత్వాన్ని కేంద్ర జల సంఘం అప్పగించింది. తాజాగా నాగార్జునసాగర్ లో ఈ వివాదం మరోసారి తలెత్తింది.

## సీ ప్లేన్ లో విజయవాడ నుండి శ్రీశైలం సీఎం చంద్రబాబు పర్యటన!




ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కేంద్రం ఇచ్చిన వరాలు ఏపీ ప్రగతికి దోహదం చేస్తున్నాయి. ఇక కేంద్ర విమానయాన శాఖామంత్రిగా కింజారపు రామ్మోహన్ నాయుడు ఉండటం కూడా ఏపీకి అదృష్టంగా మారింది. ఏపీలో ఇక నుండి సీ ప్లేన్ లు కృష్ణానదిలో దూసుకుపోనున్నాయి. ఏపీ పర్యాటక అభివృద్ధికి ఇవి బాటలు వేస్తున్నాయి. ఇక ఈ క్రమంలో నేడు ఏపీ సీఎం చంద్రబాబు విజయవాడ నుండి శ్రీశైలం సీ ప్లేన్ లో ప్రయాణం చేసి శ్రీశైలం మల్లన్నను దర్శించుకోనున్నారు.

### సీ ప్లేన్ ట్రయల్ రన్ నిర్వహించనున్న చంద్రబాబు

ఏపి సీఎం చంద్రబాబు శ్రీశైలం పర్యటనలో బాగంగా విజయవాడ ప్రకాశం బ్యారేజ్ పున్నమి ఘాట్ నుంచి శ్రీశైలం జలాశయం వరకు సీ ప్లేన్ విమానం ట్రయల్ రన్ నిర్వహిస్తున్నారు. నేడు ఉదయం 10.30కి విజయవాడ పున్నమి ఘాట్ కు చేరుకోనున్న చంద్రబాబు సీ ప్లేన్ లో విజయవాడ నుండి 12గంటలకు బయలుదేరి 12.40కి శ్రీశైలం చేరుకుంటారు. అక్కడ శ్రీశైలం మల్లన్నను దర్శించుకుని మళ్ళీ తిరిగి సీ ప్లేన్ లోనే విజయవాడకు చేరుకోనున్నారు.

### సీఎం చంద్రబాబు పర్యటన.. భారీ భద్రత

ఇక ఏపీ సీఎం చంద్రబాబు పర్యటన నేపథ్యంలో శ్రీశైలం ప్రాజెక్టు వద్ద పాతాళ గంగ వద్ద సీ ప్లేన్ ల్యాండ్ అయ్యే పరిసర ప్రాంతాలలో భారీ భద్రతను ఏర్పాటు చేశారు. ఇక శ్రీశైలం అటవీ ప్రాంతంలో కూడా గ్రేహౌండ్స్ బలగాల మోహరించి అటవీ ప్రాంతాన్ని జల్లెడ పడుతున్నారు. శ్రీశైలం రిజర్వాయర్లో ఎన్డీఆర్ఎఫ్ బృందాలు పోలీస్ బలగాలు రెస్క్యూ టీం లను కూడా రెడీగా ఉంచారు.

### 14 సీట్ల సీ ప్లేన్ సర్వీసులను ప్రారంభించనున్న చంద్రబాబు

నేడు ఏపీ సీఎం చంద్రబాబు డి హవిల్లాండ్ ఎయిర్ క్రాఫ్ట్ సంస్థ రూపొందించిన 14 సీట్ల సీ ప్లేన్ సర్వీసులను ప్రారంభించనున్నారు. చంద్రబాబు రాక సందర్భంగా శ్రీశైలంలో భారీ భద్రత ఏర్పాట్లు చేశారు. ఇక నేడు శ్రీశైలం పర్యటనలో భాగంగా చంద్రబాబు శ్రీశైలం మల్లికార్జున స్వామిని దర్శించుకోవడంతో పాటు అక్కడ పలు కార్యక్రమాలలో పాల్గొని తిరిగి సీ ప్లేన్ ద్వారానే విజయవాడకు వెళ్ళనున్నారు.

### ఏపీలో పర్యాటకాభివృద్ధికి సీ ప్లేన్ సర్వీసులు

శ్రీశైలం జలాశయంలో ఈ సీ ప్లేన్ లతో శ్రీశైలం మల్లన్న భక్తులకు ఆహ్లాదం, ఆనందం అందించే ప్రయత్నం చేస్తున్నారు. ఏపీలో పర్యాటక అభివృద్ధికి ఈ సీ ప్లేన్ విమానం సర్వీసులు బాగా ఉపయోగపడతాయి. వీటితో శ్రీశైలం క్షేత్రానికి పర్యాటకుల సంఖ్య బారీగా పేరిగే అవకాశాలు కూడా ఉన్నాయి. శ్రీశైలం క్షేత్రాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో అభివృద్ధి చేసేందుకు ఏపి సిఎం చంద్రబాబు శ్రీశైలం క్షేత్రంపై ప్రత్యేక దృష్టి పెట్టారు. ఈ సీ ప్లేన్స్ తో శ్రీశైలంలో పర్యాటకం అభివృద్ధి చెందుతుంది.

## జగన్ ఇంట్లో ఫర్నిచర్ ఎపిసోడ్ లో ట్విస్ట్ -సర్కార్ లాస్ట్ మినిట్ ఝలక్..!



ఏపీలో మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రభుత్వం ఆయనకు కేటాయించిన ఫర్నిచర్ వ్యవహారం ఇప్పటికీ తేలలేదు. జగన్ ఇంట్లో ఫర్నిచర్ ను స్వాధీనం చేసుకోండి లేకపోతే ఎంతవుతుందో చెప్పండి డబ్బులిచ్చేస్తాం అంటూ వైసీపీ చేసిన ప్రతిపాదనపై ఎటూ తేల్చకుండా సాధారణ పరిపాలన శాఖ అంతకంతకూ ఆలస్యం చేస్తోంది. ఈ నేపథ్యంలో వైసీపీ తరపున ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి హైకోర్టును ఆశ్రయించారు.జగన్ ఇంట్లో ఉన్న ఫర్నిచర్ విషయంలో ఏదో ఒక నిర్ణయం తీసుకునేలా సాధారణ పరిపాలనాశాఖకు ఆదేశాలు ఇవ్వాలని అప్పిరెడ్డి హైకోర్టును కోరారు. ఈ పిటిషన్ పై హైకోర్టు విచారణకు సిద్దమైంది. అదే సమయంలో ప్రభుత్వం ట్విస్ట్ ఇచ్చింది. అసలు వైసీపీ నేత అప్పిరెడ్డి దాఖలు చేసిన పిటిషన్ లో వివరాలే సరిగా లేవని హైకోర్టు దృష్టికి తెచ్చింది. వైసీపీ ఈ పిటిషన్ దాఖలు చేయడానికే వీల్లేదని హైకోర్టుకు ప్రభుత్వ న్యాయవాది తెలిపారు. దీంతో హైకోర్టు కూడా ఆశ్చర్యం వ్యక్తం చేసింది.వైసీపీ నేత అప్పిరెడ్డి దాఖలు చేసిన ఈ పిటిషన్ లోని వెరిఫికేషన్ కాలమ్ లో వివరాలన్నీ తప్పుల తడకగా ఉన్నాయని ప్రభుత్వ న్యాయవాది అభ్యంతరం తెలిపారు. దీంతో అసలు ఈ పిటిషన్ కు నంబర్ ఎలా కేటాయించారంటూ న్యాయమూర్తి జస్టిస్ కృష్ణమోహన్ ప్రశ్నించారు. చివరికి పిటిషనర్ అప్పిరెడ్డి తప్పులు సరిచేసుకునేందుకు హైకోర్టును సమయం కోరారు. దీంతో హైకోర్టు కూడా రెండు వారాలు సమయం ఇచ్చింది. అప్పటివరకూ విచారణను వాయిదా వేసింది.

# మర్యాదగా ఉంటే మర్యాదగా ఉంటాం



సోషల్ మీడియాకు చంద్రబాబు హెచ్చరిక

రాష్ట్రంలో నెలకొన్న పరిణామాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించారు. సోషల్ మీడియా ద్వారా అసభ్యకర పోస్టులను వేసే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. ముఖ్యంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను వదిలిపెట్టమని స్పష్టం చేశారు. ఈ మధ్యాహ్నం ఆయన నంద్యాల జిల్లా శ్రీశైలంలో పర్యటించారు. విజయవాడ- శ్రీశైలం మధ్య కొత్తగా ప్రవేశపెట్టిన సీప్లేన్ ట్రయల్ రన్‌ను ప్రకాశం బ్యారేజీ పున్నమి ఘాట్ వద్ద లాంఛనంగా ప్రారంభించారు. పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడితో కలిసి అక్కడినుంచి అదే సీప్లేన్‌లో శ్రీశైలానికి వచ్చారు.శ్రీభ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన చంద్రబాబును అర్చకులు, పాలక మండలి సభ్యులు సాదర స్వాగతం పలికారు. మల్లికార్జునుడి దర్శనానంతరం ఆయనకు తీర్థప్రసాదాలను అందజేశారు. స్వామివారి చిత్రపటాన్ని బహూకరించారు.ఈ సందర్భంగా శ్రీశైలంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడారు. మహిళలు, ప్రభుత్వంపై సోషల్ మీడియాలో వ్యతిరేక పోస్టులు పెట్టే వారికి హెచ్చరికలను జారీ చేశారు. మర్యాదగా ఉంటే మర్యాదగా ఉంటామని, ఆడబిడ్డల జోలికి వస్తే మాత్రం సహించబోమని అన్నారు. వ్యక్తిత్వం హననం చేసే వారిని ఉపేక్షించే ప్రసక్తే లేదని చెప్పారు.తెలుగుదేశం పార్టీ దేనికీ భయపడదని, తీవ్రవాదులతో పోరాడామని చంద్రబాబు అన్నారు. ఒక ముఠా నాయకుడిని పూర్తిగా అదుపు చేశామని, మత విద్వేషాలను రెచ్చగొట్టే నాయకులను నియంత్రించామని చెప్పారు. రౌడీలను లేకుండా చేశామని, రాజకీయ ముసుగేసుకున్న రౌడీల అసలు స్వరూపాన్ని బయటపెట్టామని అన్నారు.అలాంటి రాజకీయ నాయకులను రౌడీలు, నేరస్తుల్లాగే చూశామని చెప్పారు. ఒకరిద్దరు పోలీసు అధికారులు తప్పు చేసినా, లేదా లాలూచీ పడినా అదే వారి లాస్ట్ వ్యవహారమౌతుందని చంద్రబాబు హెచ్చరించారు. శాంతి భద్రతలు బాగుంటేనే రాష్ట్రానికి పెట్టుబడులు వస్తాయని పునరుద్ఘాటించారు.శాంతి భద్రతలకు విఘాతం కలిగితే పెట్టుబడులు రాబోవని, పర్యాటక రంగం అభివృద్ధి చెందదని చంద్రబాబు చెప్పారు. పర్యాటక రంగం అభివృద్ధి చెందాలంటే రాష్ట్రం ప్రశాంతంగా ఉండాలన, అలాంటి వాతావరణం ఏర్పడాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఇంకా పేదరికాన్ని పెంచడానికి సిద్ధంగా లేమని వ్యాఖ్యానించారాయన.

# నామినేటేడ్ పోస్టుల

# రెండో జాబితా ఇదే..! బీజేపీ, జనసేనకివే..!

ఏపీలో ఐదు నెలల క్రితం అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం నామినేటెడ్ పోస్టుల్ని వరుసగా భర్తీ చేస్తోంది. ఇప్పటికే 20 మందితో నామినేటెడ్ పోస్టుల తొలి జాబితా విడుదల చేసిన ప్రభుత్వం ఇవాళ మరో లిస్ట్ రిలీజ్ చేసింది.ఇందులో ప్రభుత్వ సలహాదారులతో పాటు ఆర్టీసీ రీజనల్ బోర్డు ఛైర్మన్లు, మరికొన్ని పదవులు ఉన్నాయి. వీరిలోనూ సామాజిక సమీకరణాలకు, విధేయతకు ప్రభుత్వం పెద్దపీట వేసింది. నామినేటెడ్ పోస్టుల జాబితా ఇలా ఉంది.



## కూటమి ప్రభుత్వం నామినేటేడ్ పదవుల రెండో జాబితా

1. మైనార్టీ వ్యవహారాల సలహాదారుగా క్యాబినెట్ ర్యాంక్ తో మహమ్మద్ షరీఫ్
2. విద్యార్థుల నైతిక విలువల సలహాదారుగా క్యాబినెట్ ర్యాంక్ తో చాగంటి కోటేశ్వర్ రావు
3. ఏపీ శెట్టి బలిజ కార్పొరేషన్ ఛైర్మన్ కూడిపూడి సత్తిబాబు
4. ఏపీ గవర కార్పొరేషన్ ఛైర్మన్ గా మాల సురేంద్ర
5. ఏపీ కళింగ కార్పొరేషన్ ఛైర్మన్ గా రోనంకి కృష్ణం నాయుడు
6. ఏపీ కొప్పుల వెలమ కార్పొరేషన్ ఛైర్మన్ గా పీవీజీ కుమార్
7. ఏపీ కురుబ కార్పొరేషన్ ఛైర్మన్ గా దేవేంద్రప్ప
8. ఏపీ నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ గా ఆర్ సదాశివ
9. ఏపీ రజక కార్పొరేషన్ ఛైర్మన్ గా సావిత్రి
10. ఏపీ తూర్పు కాపు కార్పొరేషన్ ఛైర్మన్ గా జనసేన నేత పాలవలస యశస్వి
11. ఏపీ వాల్మీకి, బోయ కార్పొరేషన్ ఛైర్మన్ గా కపట్రాల సుశీలమ్మ ( బోజమ్మ )
12. ఏపీ వన్యకుల క్షత్రియ ( వనేరెడ్డి, వన్నికాపు, పల్లి కాపు, పల్లి రెడ్డి) కొర్పొరేషన్ ఛైర్మన్ గా ఆర్ రాజన్
13. ఏపీ యాదవ కార్పొరేషన్ ఛైర్మన్ గా నరసింహ యాదవ్
14. ఏపీ అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ ఛైర్మన్ గా జనసేన నేత చిలకలపూడి పాపారావు
15. ఏపీ గౌడ కార్పొరేషన్ ఛైర్మన్ గా వీరంకి వెంకట గురుమూర్తి
16. ఏపీ కోపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ ఛైర్మన్ గా గండి బాబ్జి
17. ఏపీ శిల్పారామం సొసైటీ విజయవాడ ఛైర్మన్ గా మంజులా రెడ్డి రెంటిచింతల
18. ఏపీ స్టేట్ బయో - డైవర్సిటీ బోర్డు ఛైర్మన్ గా నీలాయపాలెం విజయకుమార్
19. ఏపీ స్టేట్ ఫైబర్ నెట్ ఛైర్మన్ గా జీవి రెడ్డి
20 . ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ గా మన్నవ మోహన్ కృష్ణ
21. ఏపీ కల్చరల్ కమిషన్ ఛైర్మన్ గా తేజస్వి పొడపాటి
22. ఏపీ ఎన్విరాన్మెంట్ మ్యానేజ్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ గా పొలంరెడ్డి దినేష్ రెడ్డి
23. ఏపీ ఫారెస్ట్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ గా సుజయ్ కృష్ణ రంగారావు
24. ఏపీ గ్రంధాలయ పరిషద్ ఛైర్మన్ గా గోనుగుంట్ల కోటేశ్వర రావు
25. ఏపీ ఐడీసీ ఛైర్మన్ గా దేగల ప్రభాకర్
26. ఏపీ ఖాదీ అండ్ ఇండస్ట్రీస్ బోర్డు ఛైర్మన్ గా కేకే చౌదరి
27. ఏపీ మెడికల్ సర్వీసెస్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ గా చిల్లపల్లి శ్రీనివాస రావు ( జనసేన )
28. ఏపీ రోడ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ గా ప్రగడ నాగేశ్వర రావు
29. ఏపీ స్టేట్ అగ్రికల్చర్ మిషన్ ఛైర్మన్ గా మరెడ్డి శ్రీనివాస రెడ్డి
30. ఏపీ స్టేట్ ఆక్వా కల్చర్ డెవెలప్మెంట్ అధారిటీ ఛైర్మన్ గా ఆనం వెంకట రమణా రెడ్డి
31. ఏపీ స్టేట్ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ అడ్వైజరీ కమిటీ ఛైర్మన్ గా రఘురామ రాజు గొట్టిముక్కల
32. ఏపీ స్టేట్ ఆర్గానిక్ ప్రొడక్ట్స్ సర్టిఫికేషన్ అధారిటీ ఛైర్మన్ గా - సావల దేవదత్
33. ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ గా రావి వెంకటేశ్వర రావు
34. ఏపీ ఉమెన్స్ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ కావలి గ్రీష్మ
35. ఏపీఎస్ఆర్టిసి రీజనల్ బోర్డు ఛైర్మెన్లుగా దోన్ను దొర, రెడ్డి అప్పల నాయుడు, సురేష్ రెడ్డి, పోలా నాగరాజు
36. ఏపీ హ్యాండ్ లూమ్ కోపరేటివ్ సొసైటీ ఛైర్మన్ గా సజ్జా హేమలత
37 . ఏపీ నాటక అకాడమీ ఛైర్మన్ గా గుమ్మడి గోపాల కృష్ణ
38. ఎన్టీఆర్ వైద్య సేవ ఛైర్మన్ గా సీతారామ సుధాకర్
39. స్వచ్ఛ్ ఆంధ్రప్రదేశ్ మిషన్ ఛైర్మన్ గా కొమ్మారెడ్డి పట్టాభి రామ్
40 . అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ అధారిటీ ఛైర్మన్ గా స్వామినాయుడు ఆలాడ
41. అనంతపూర్ - హిందూపూర్ అర్బన్ డెవలప్మెంట్ అధారిటీ ఛైర్మన్ గ టిసి.వరుణ్
42. అన్నమయ్య అర్బన్ డెవలప్మెంట్ అధారిటీ ఛైర్మన్ గా రూపానంద రెడ్డి
43. బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అధారిటీ ఛైట్మర్మన్ గా సలగల రాజశేఖర్ బాబు
44. బొబ్బిలి అర్బన్ డెవలప్మెంట్ అధారిటీ ఛైర్మన్ గా తెంటు లక్ష్మి నాయుడు
45. చిత్తూరు అర్బన్ డెవలప్మెంట్ అధారిటీ ఛైర్మన్ గా కే. హేమలత
46. కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అధారిటీ ఛైర్మన్ గా తుమ్మల రామస్వామి
47. కర్నూలు అర్బన్ డెవలప్మెంట్ అధారిటీ ఛైర్మన్ గా సోమిశెట్టి వెంకటేశ్వర్లు
48. మచిలీపట్టణం అర్బన్ డెవలప్మెంట్ అధారిటీ ఛైర్మన్ గా మట్టా ప్రసాద్
49. నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అధారిటీ ఛైర్మన్ గా కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి
50. రాజమండ్రి అర్బన్ డెవలప్మెంట్ అధారిటీ ఛైర్మన్ గా బోడ్డు వెంకటరమణ చౌదరి
51. శ్రీకాకుళం అర్బన్ డెవలప్మెంట్ అధారిటీ ఛైర్మన్ గా కోరికన రవికుమార్
52. విశాఖపట్నం మెట్రో రీజియన్ డెవెలప్మెంట్ అధారిటీ ఛైట్మర్మన్ గా ప్రణవ్ గోపాల్
53. ఏపీ స్టేట్ మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ గా ముస్తాక్ అహ్మద్
54. ఏపీ ఆర్య వైశ్య వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ గా డూండీ రాకేష్
55 . ఏపీ క్షత్రియ కార్పొరేషన్ ఛైర్మన్ గా వి. సూర్యనారాయణ రాజు
56. ఏపీ స్టేట్ కాపు కార్పొరేషన్ ఛైర్మన్ గా కొత్తపల్లి సుబ్బారాయుడు
57. ఏపీ మాదిగ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ గా ఉండవల్లి శ్రీదేవి
58. ఏపీ మాల ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ గా డాక్టర్ పెదపూడి విజయ్ కుమార్
59. ఏపీ గిరిజన సహకార కార్పొరేషన్ ఛైట్మర్మన్ గా కిడారి శ్రావణ్

కూటమి సర్కార్ ప్రకటించిన నామినేటెడ్ పోస్టుల రెండో జాబితాలో బీజేపీకి మూడు పదవులు, జనసేనకు 10 పదవులు దక్కాయి. అలాగే టీడీపీకి వీర విధేయులుగా ఉన్న సీనియర్ నేతలు మొహమ్మద్ షరీఫ్, కొమ్మారెడ్డి పట్టాభిరామ్, కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, ఆనం వెంకటరమణారెడ్డి, కొత్తపల్లి సుబ్బారాయుడు, దూండీ రాకేష్, వైసీపీని కాదని వచ్చిన ఉండవల్లి శ్రీదేవి వారికి ఈ జాబితో చోటు కల్పించారు. అలాగే ప్రవచన కర్త చాగంటి కోటేశ్వరరావును నైతిక విలువల సలహాదారుగా నియమించారు.